రెవెన్యూ సేవలు కీలకం


రిటైర్డ్ వీఆర్వోలను సత్కరించిన అధికారులు

ముదినేపల్లి రూరల్: ప్రజా జీవితంలో రెవెన్యూ సేవలు ఎంతో కీలకమైనవిగా తహసీల్దార్ లతీఫ్ బాషా వర్ణించారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల దైనందిక జీవితంలో రెవెన్యూ సేవలు ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రెవెన్యూ శాఖతో సంబంధాలు కలిగి ఉంటుందన్నారు. ఈ సేవలను అధికారులు నిజాయితీతో అందిస్తే రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఏర్పడుతుందన్నారు. అనంతరం రిటైర్డ్ వీఆర్వోలు చిట్టూరి నాంచారయ్య, తలగడదీవి బసవరత్నాన్ని సత్కరించారు. కార్యక్రమంలో డీటీ ప్రసాద్, రెవెన్యూ ఆర్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. నూజివీడు కేఆర్‌సీ తహసీల్దార్ డి.రామారావును సత్కరించారు. తహసీల్దార్ నవీన్‌కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: సమాజంలో మనిషికి జననం నుంచి మరణం వరకు సేవలందించేది రెవెన్యూ శాఖ అని ఆర్డీఓ జి. బాల సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ఎక్కువ సేవలు రెవెన్యూ అధికారులందిస్తారన్నారు. ఇంతటిగొప్ప శాఖ రెవెన్యూ డేను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు పి. బాలాజి, జిల్లా మాజీ కార్యదర్శి విక్టర్ పాల్, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎం. ప్రసాద్ బాబు, ఇన్‌చార్జి తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ నాగబాబు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: రైతులు, ప్రజలకు రెవిన్యూ శాఖ అందించే సేవలు ప్రశంసనీయమని గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్ అన్నారు. శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సభలో తహసీల్దార్ బి.లోకరాజును సన్మానించి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ టి.విజయసారథి పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: ప్రజలకు ఉత్తమ సేవలు అందించే అవకాశం ఉన్న శాఖ రెవెన్యూ శాఖ మాత్రమే అని పామర్రు తహసీల్దార్ జీ రవికాంత్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా రెవెన్యూ డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్రాంత తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, రిటైర్డు వీఆర్‌ఓలు కాశీ, రామారావు, రామ్ లక్ష్మణ్, విశ్రాంత వీఆర్‌ఏలు రెడ్డియ్య, పాండురంగారావును సన్మానించారు.

ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



కైకలూరు: అయ్యప్ప నామస్మరణతో భవానమ్మ చెరువు సమీప అయ్యప్ప సామి దేవాలయం శుక్రవారం మారుమోగింది. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా గురుస్వామి గోపిస్వామి పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, లక్ష్మీ గణపతి ఆవాహన, మండప ఆవాహన పూజ, పంచామృతాభిషేకాలు, వస్త్ర, పుష్పాలంకరణ తదితర పూజాది క్రతువులు, లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీవినాయక, సుబ్రహ్మణ్యేశ్వర, మాలికాపురిమాత, పంచముఖ ఆంజనేయస్వామి వార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమంలో గోపిస్వామి, నాగశిరోమణ దంపతులు పూజలు చేశారు. కైకలూరుకు చెందిన పునుకొల్లు వెంకటరమణ రెండు వేల మంది భక్తులకు అన్నదానం చేశారు.

గుడివాడ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా జయలక్ష్మి

గుడివాడ టౌన్: గుడివాడ డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొవ్వూరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా చేస్తున్న ఆమె గుడివాడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తామన్నారు.





ఆక్రమించుకున్న భూమిని అప్పగించండి

ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని బాధితుడి ఆవేదన


భూ వివాదంలో ఘర్షణ పడుతున్న ఇరువర్గాలు

కలిదిండి(కైకలూరు): నకిలీ రిజిస్ట్రేషన్‌తో భూమిని ఆక్రమించుకున్న ఘటనలో కలెక్టర్ కార్యాలయంలో 10 సార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని కుర్రేళ్ల రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కలిదిండి మండలం పడమటిపాలెం శివారు బరింకలగరువులో 728–9లో తొమ్మిది సెంట్ల ఆక్రమణ భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య శుక్రవారం ఘర్షణ చోటు చేసుకుంది. తహసీల్దార్ రామకృష్ణ ఆదేశాలతో ఆర్ఐ శ్యామల, పోలీసులు, వీఆర్వో, వీఆర్ఏలు ఆక్రమణలు తొలగించడానికి వచ్చారు. ఈ లోపు ఆక్రమణదారుడు ఇంజక్షన్ ఆర్డర్ ఉందంటూ చెప్పడంతో ఆక్రమణ తొలగించకుండా వెనుదిరిగారు. బాధితుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ గురివిందపల్లి మార్తమ్మ కుమారులు ఏసురత్నం, ఉదయ్‌కుమార్, ఇందిరాకాలనీకి చెందిన పండు జాన్‌రాజు తన పొలానికి ఉండిలో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా న్యాయం జరగలేదన్నారు. తహసీల్దార్ రామకృష్ణ పోలీసులకు అక్రమ కట్టడం తొలగించాలని చెప్పినా ఆక్రమణదారులు తమపై దౌర్జన్యం చేశారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు పొలం అప్పగించాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం



ముదినేపల్లి రూరల్: నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బొమ్మినంపాడు, అల్లూరు, ఈడేపల్లి, కొరగుంటపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రహదారులు ఉండాలన్నారు. రహదారులతో పాటు పక్కా డ్రెయిన్ల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ రైతులు ధర్నా

నందివాడ: గుడివాడ నియోజకవర్గంలో స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ శుక్రవారం ధర్నా చేశారు. గ్రామ రైతు సంఘం నాయకులు పుట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెడితే రైతులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పల్లపోతు నాగరాజు, డొక్కు సుబ్రమణ్యం, శ్యామల ప్రసాద్, జొన్నలగడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆహారపు పొట్లాల పంపిణీ

పామర్రు: ప్రముఖ కమ్యూనిస్టు నేత పూర్ణయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఆయన కుటుంబ సభ్యులు ఆహారపు పొట్లాల పంపిణీ చేశారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాడిశెట్టి సాంబశివరావు, పంచాయతీ సభ్యులు కుమార్, నాయకులు పూర్ణేష్, పూర్ణయ్య కుటుంబ సభ్యులు సత్య, సుధా, సౌమ్యప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

బాల్య వివాహాలను అరికట్టండి

గుడివాడ టౌన్: సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సీడీపీఓ ఎ.విజయా ఫ్లారెన్స్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏకేటీపీ బాలికోన్నత పాఠశాల్లో అన్ని అంగన్‌వాడి కేంద్రాలకు చెందిన కిశోర బాలికలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాలు వ్యతిరేకిస్తామని కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.













యోగా నిత్య జీవితంలో భాగం కావాలి


కోర్టులో యోగాసనాలు సాధన చేస్తున్న జడ్జి శివకిరణ్, న్యాయవాదులు

కైకలూరు: యోగాను ప్రతిఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కైకలూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.శివకిరణ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయవాదులతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ యోగాతో శరీరంలో ప్రతి అవయవం పని తీరు మెరుగుపడుతుందన్నారు. ఒక్కో ఆసన భంగిమతో అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. మానసిక ప్రశాంతతకు యోగా ఒక సులభమైన ప్రక్రియని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో మానవులు అనేక రకాల భావావేశాలకు, ఒత్తిడికి గురవుతున్నారన్నారు. యాంత్రిక యుగంలో ఇది ఒక విషవలయంగా మారిందన్నారు. నేడు యోగా సనాతన ధర్మం ప్రపంచ మానవాళికి ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ రోజు యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, కారే శరత్‌బాబు, ఎం.పాములు. ఇందిరా, ఎంఎస్ రాజు, చావలి శంకర శాస్త్రీ, రమాదేవి, జితేంద్ర, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యోగా డేను జయప్రదం చేయండి

గుడివాడ టౌన్: అంతర్జాతీయ యోగా దినోత్సవం–2025 జయప్రదం చేయాలని ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. శనివారం ఉదయం ఏడు గంటలకు ఎన్టీఆర్ స్టేడియంలో యోగా డే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని స్వచ్ఛంద సేవాసంస్థలు, వాకర్స్ అసోసియేషన్స్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్స్, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, క్రీడాకారులు, పట్టణ ప్రజలు, యోగా గురువులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో శనివారం ఉదయం నిర్వహించే యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ శుక్రవారం కోరారు. యోగా దినోత్సవం సందర్భంగా యోగా ప్రదర్శన గురువు చినరాయుడుతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యోగ సాధకులు, ఉత్సాహవంతులు పాల్గొనాలని కోరారు.

నేడు మధ్యాహ్నం వరకే పాఠశాలలు

ముదినేపల్లి రూరల్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం వరకే పాఠశాలలు పని చేయాలని విద్యా శాఖ ఉన్నతాధికారులు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. యోగా దినోత్సవం సందర్భంగా మూడు నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఉదయం 7.30 గంటలకు అల్పాహారం, 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. అదేవిధంగా ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు యథావిధిగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

ఘనంగా సత్యసాయి రథం ఊరేగింపు


కూచిపూడిలో సత్య సాయి రథం ఊరేగింపు

మొవ్వ: సత్యసాయి బాబా జయంతి నిర్వహణ సందర్భంగా పుట్టపర్తి సాయిబాబా రథం ఊరేగింపు మొవ్వ మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మొవ్వ మండలంలోని కూచిపూడిలో ఎస్ఎస్ఎల్ కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణం నుంచి శ్రీ సత్య సాయి బాబా రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి కలశాలతో ఊరేగింపు ప్రారంభించారు. ఈ రథం కూచిపూడి, పెదపూడి, మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ, కోసూరు, కాజ మీదుగా ఘంటసాలకు చేరుతుంది. అక్కడ నుంచి మళ్లీ రాత్రికి కూచిపూడిలో బస ఏర్పాటు చేశారు.


సాయి రథానికి ఘన స్వాగతం

పామర్రు: భగవాన్ బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి దివ్య రథం పామర్రుకు శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆ రథానికి భక్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షుడు కొమరగిరి చంద్రశేఖర్, రాష్ట్ర సమన్వయకర్త నాగ ప్రసాద్, ప్రగతి సంస్థల అధిపతి సనకా పూర్ణచంద్రరావు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.









ఘనంగా రెవెన్యూ దినోత్సవం

పమిడిముక్కల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. నూజివీడు కేఆర్‌సీ తహసీల్దార్ డి.రామారావును సత్కరించారు. తహసీల్దార్ నవీన్‌కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: సమాజంలో మనిషికి జననం నుంచి మరణం వరకు సేవలందించేది రెవెన్యూ శాఖ అని ఆర్డీఓ జి. బాల సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ఎక్కువ సేవలు రెవెన్యూ అధికారులందిస్తారన్నారు. ఇంతటిగొప్ప శాఖ రెవెన్యూ డేను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు పి. బాలాజి, జిల్లా మాజీ కార్యదర్శి విక్టర్ పాల్, డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎం. ప్రసాద్ బాబు, ఇన్‌చార్జి తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ నాగబాబు, విశ్రాంత డీటీ ఆంజనేయదాసు పాల్గొన్నారు.



గుడివాడలో మాట్లాడుతున్న ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: రైతులు, ప్రజలకు రెవెన్యూ శాఖ అందించే సేవలు ప్రశంసనీయమని గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్ అన్నారు. శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సభలో తహసీల్దార్ బి.లోకరాజును సన్మానించి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ టి.విజయసారథి, గుడ్లవల్లేరు నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, లయన్స్ మాజీ చైర్మన్ పోలవరపు వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: ప్రజలకు ఉత్తమ సేవలు అందించే అవకాశం ఉన్న శాఖ రెవెన్యూ శాఖ మాత్రమే అని పామర్రు తహసీల్దార్ జీ రవికాంత్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా రెవెన్యూ డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్రాంత తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, రిటైర్డు వీఆర్‌ఓలు కాశీ, రామారావు, రామ్ లక్ష్మణ్, విశ్రాంత వీఆర్‌ఏలు రెడ్డియ్య, పాండురంగారావును సన్మానించారు.

మొవ్వలో..

మొవ్వ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ కే మస్తాన్ ఏడుగురు సీనియర్ సిటిజన్స్‌ను, విశ్రాంత వీఆర్‌ఓలు ప్రసాద్, శ్యామ్‌ను సత్కరించి అభినందించారు. అలాగే మంత్రిపాలెం వీఆర్‌ఓ ఆరేపల్లి రవి, భట్లపెనుమర్రు వీఆర్‌ఏ నాగరాజు, కోసూరు వీఆర్‌ఏ నీలిమ, సర్వేయర్ రామ శివప్రసాద్ సత్కరించారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

విద్యావ్యాపారం చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలి

గుడివాడ టౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యావ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షాదిక్‌బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చైతన్య పాఠశాల వద్ద ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ సంబంధిత వస్తువులు అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు ధీరజ్, సాహిత్, బాషా, వికాస్ పాల్గొన్నారు.

తొమ్మిది గంటల పనిదినాలు దుర్మార్గం

గుడివాడ టౌన్: కార్మికులు రక్తం ధారబోసి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను, 9 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్రం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ప్రోత్సహిస్తున్నాయన్నారు. వీటిని రద్దు చేయాలని కార్మిక వర్గాలు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ముళ్లపూడి విల్సన్‌కు ఘన నివాళి

పామర్రు: సీపీఎం మండల కమిటీ సభ్యుడు ముళ్లపూడి విల్సన్(73) శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహానికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. విల్సన్ కొన్ని రోజులుగా ఆయన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. గుడివాడ డివిజన్ కమిటీ సభ్యుడిగా, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా నాయకుడిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో పామర్రు వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, నాయకులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మల్యాద్రి, జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు తదితరులు ఉన్నారు.



విల్సన్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు తదితరులు

సంక్షిప్త వార్తలు

గుడివాడ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా జయలక్ష్మి

గుడివాడ టౌన్: గుడివాడ డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొవ్వూరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా చేస్తున్న ఆమె గుడివాడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన మందులు అందేలా కృషిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపులేని మందుల అమ్మకాలపై కఠిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

ఐటీఐ కళాశాల్లో రెండో విడత కౌన్సెలింగ్

గుడివాడ టౌన్: కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాల్లో మిగిలిన సీట్లకు రెండో విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కేబీఆర్ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మంజులాదేవి శుక్రవారం తెలిపారు. 10, 8 తరగతులు పాసైన యువతీ యువకులు ఇందుకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు జూలై 15వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 08674-295953, 8297574757లో సంప్రదించాలని పేర్కొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ రైతులు ధర్నా

నందివాడ: గుడివాడ నియోజకవర్గంలో స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తూ శుక్రవారం ధర్నా చేశారు. గ్రామ రైతు సంఘం నాయకులు పుట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెడితే రైతులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పల్లపోతు నాగరాజు, డొక్కు సుబ్రమణ్యం, శ్యామల ప్రసాద్, జొన్నలగడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆహారపు పొట్లాల పంపిణీ

పామర్రు: ప్రముఖ కమ్యూనిస్టు నేత పూర్ణయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఆయన కుటుంబ సభ్యులు ఆహారపు పొట్లాల పంపిణీ చేశారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాడిశెట్టి సాంబశివరావు, పంచాయతీ సభ్యులు కుమార్, నాయకులు పూర్ణేష్, పూర్ణయ్య కుటుంబ సభ్యులు సత్య, సుధా, సౌమ్యప్రియ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టండి

గుడివాడ టౌన్: సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సీడీపీఓ ఎ.విజయా ఫ్లొరెన్స్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏకేటీపీ బాలికోన్నత పాఠశాల్లో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన కిశోర బాలికలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాలు వ్యతిరేకిస్తామని కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.

యోగా నిత్య జీవితంలో భాగం కావాలి



కోర్టులో యోగాసనాలు సాధన చేస్తున్న జడ్జి శివకిరణ్, న్యాయవాదులు

కైకలూరు: యోగాను ప్రతిఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కైకలూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.శివకిరణ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయవాదులతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ యోగాతో శరీరంలో ప్రతి అవయవం పని తీరు మెరుగుపడుతుందన్నారు. ఒక్కో ఆసన భంగిమతో అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. మానసిక ప్రశాంతతకు యోగా ఒక సులభమైన ప్రక్రియని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో మానవులు అనేక రకాల భావావేశాలకు, ఒత్తిడికి గురవుతున్నారన్నారు. యాంత్రిక యుగంలో ఇది ఒక విష వలయంగా మారిందన్నారు. నేడు యోగా సనాతన ధర్మం ప్రపంచ మానవాళికి ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వడ్లాని శ్రీరామచంద్రమూర్తి, కారే శరత్‌బాబు, ఎం.పాములు. ఇందిరా, ఎంఎస్ రాజు, చావలి శంకర శాస్త్రీ, రమాదేవి, జితేంద్ర, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యోగా డేను జయప్రదం చేయండి

గుడివాడ టౌన్: అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 జయప్రదం చేయాలని ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. శనివారం ఉదయం ఏడు గంటలకు ఎన్టీఆర్ స్టేడియంలో యోగా డే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని స్వచ్ఛంద సేవాసంస్థలు, వాకర్స్ అసోసియేషన్స్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్స్, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, క్రీడాకారులు, పట్టణ ప్రజలు, యోగా గురువులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో శనివారం ఉదయం నిర్వహించే యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ శుక్రవారం కోరారు. యోగా దినోత్సవం సందర్భంగా యోగా ప్రదర్శన గురువు చినరాయుడుతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యోగ సాధకులు, ఉత్సాహవంతులు పాల్గొనాలని కోరారు.

నేడు మధ్యాహ్నం వరకే పాఠశాలలు

ముదినేపల్లి రూరల్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం వరకే పాఠశాలలు పని చేయాలని విద్యా శాఖ ఉన్నతాధికారులు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. యోగా దినోత్సవం సందర్భంగా మూడు నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఉదయం 7.30 గంటలకు అల్పాహారం, 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. అదేవిధంగా ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు యథావిధిగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

ఘనంగా సత్యసాయి రథం ఊరేగింపు



కూచిపూడిలో సత్య సాయి రథం ఊరేగింపు

మొవ్వ: సత్యసాయి బాబా జయంతి నిర్వహణ సందర్భంగా పుట్టపర్తి సాయిబాబా రథం ఊరేగింపు మొవ్వ మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మొవ్వ మండలంలోని కూచిపూడిలో ఎస్ఎస్ఎల్ కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణం నుంచి శ్రీ సత్య సాయి బాబా రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి కలశాలతో ఊరేగింపు ప్రారంభించారు. ఈ రథం కూచిపూడి, పెదపూడి, మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ, కోసూరు, కాజ మీదుగా ఘంటసాలకు చేరుతుంది. అక్కడ నుంచి మళ్లీ రాత్రికి కూచిపూడిలో బస ఏర్పాటు చేశారు.

సాయి రథానికి ఘన స్వాగతం

పామర్రు: సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి దివ్య రథం పామర్రుకు శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆ రథానికి భక్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షుడు కొమరగిరి చంద్రశేఖర్, రాష్ట్ర సమన్వయకర్త నాగ ప్రసాద్, ప్రగతి సంస్థల అధిపతి సనకా పూర్ణచంద్రరావు, సమన్వయ కర్తలు పాల్గొన్నారు.